




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



hmtv ఆధ్వర్యంలో
ఆంధ్రప్రదేశ్ దశ-దిశ
మహబూబ్ నగర్ సదస్సు
పునఃప్రసారం మ॥ 2.00 గం॥లకు



బుధవారం | 10 మార్చి 2010 | హైదరాబాద్

సంపుటి 3 | సంచిక 139
పేజీలు 10+4+20 | వెల: రూ.3.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం: శ్రీ విరోధినామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్షం, తిథి: దశమి మ. 12.14; నక్షత్రం: పూర్వాషాడ సా. 4.14; వర్జ్యం: రా. 12.16 నుంచి తె. 3.05 వరకు; రాహుకాలం: మ. 12.00 నుంచి మ. 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.49 నుంచి మ. 12.36 వరకు; సూర్యోదయం: ఉ. 6.17 ని. సూర్యాస్తమయం సా. 6.04 ని.

# భారతీయ మహిళకు పట్టాభిషేకం



- రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- వద్దన్నది ఒక్కరే...
- సరేనన్నది 186 మంది
- ఎస్పీ, ఆర్జేడీ, జేడీయూ సభ్యుల వీరంగం
- ఏడుగురిని సస్పెండ్ చేసిన ఛైర్మన్
- మార్షల్స్‌తో వెలుపలికి తరలింపు
- ఓటింగ్‌కు రెండు పార్టీలు గైర్హాజరు
- తృణమూల్ కాంగ్రెస్ దూరం
- సంప్రదించలేదని మమత ఆగ్రహం
- బీఎస్పీ వాకౌట్
- 14ఏళ్ల తర్వాత మోక్షం
- 15ఏళ్ల వరకు రిజర్వేషన్లు
- రొటేషన్ పద్ధతిలో అమలు
- ఇక లోక్‌సభ ఆమోదమే కీలకం

న్యూఢిల్లీ: పార్లమెంటు, రాష్ట్ర శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు రాజ్యసభ ఆమోదముద్ర వేసింది. సభకు హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తామన్న ఎస్పీ, ఆర్‌జేడీ పార్టీల హెచ్చరికలను సైతం ప్రభుత్వం ఖాతరు చేయలేదు. గత 14 ఏళ్ల నుంచి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టడం, వీగిపోవడం జరుగుతూ వస్తోంది. మంగళవారం రాజ్యసభలో మహిళా బిల్లు ఓటింగ్‌కు పెట్టినప్పుడు 186 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా, వ్యతిరేకంగా ఒక్క ఓటు మాత్రమే పడింది. ఎస్పీ, ఆర్‌జేడీ, జేడీ (యు) సభ్యులు పెద్ద ఎత్తున సభలో గందరగోళం సృష్టించడం, వారిని సభ నుంచి సస్పెండ్ చేయడంతో రాజ్యసభలో బిల్లు నెగ్గడం సులువైంది. 233 మంది సభ్యులున్న సభలో యూపీఏ ప్రభుత్వానికి తగినంత మెజారిటీ లేదు. ఈ బిల్లును పాస్ చేయించుకునేందుకు కనీసం 155 మంది సభ్యుల మద్దతు అవసరం. బీజేపీ, లెఫ్ట్, మరి కొన్ని పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. యూపీఏ ప్రభుత్వం సునాయాసంగా 165 మంది సభ్యుల మద్దతు కూడగట్టుకోగలిగింది. బిల్లు ఆమోదం

... 5లో

## క్షణక్షణం

| | |
|---|---|
| ఉ. 10 గం | ప్రధానితో లాలూ, ములాయం భేటీ అఖిలపక్షానికి డిమాండ్ |
| ఉ. 11 గం | రాజ్యసభ ప్రారంభం. గందరగోళం. 12గం వరకు వాయిదా. లోక్‌సభలోనూ అదే సీన్. గంట వాయిదా |
| ఉ. 12 గం | ఎస్పీ, ఆర్‌జేడీ, జేడీ(యూ) ఆలజడి. 2గం వరకూ లోక్‌సభ వాయిదా. రాజ్యసభలో ఆగని రభస. 7గురు సభ్యుల సస్పెన్షన్. మ. 2గం వరకు వాయిదా. |
| మ. 2 గం | లోక్‌సభలో ఆగని గందరగోళం. సా. 4 గం వరకు వాయిదా. రాజ్యసభ 3గం వరకు వాయిదా. |
| మ. 3 గం | సస్పెండ్ చేసిన 7గురు సభ్యులను మార్షల్స్‌తో బయటకు పంపిన ఛైర్మన్. బిల్లును ఓటింగ్‌కు పెట్టిన అన్సారీ. |
| మ. 3.15 | చర్చ ప్రారంభించిన అరుణ్ జైట్లీ |
| సా. 6 గం | చర్చకు ప్రధాని సమాధానం |
| సా. 6.45 | బిల్లుకు రాజ్యసభ ఆమోదం |




## వరద సహాయంపై మాటల యుద్ధం



- వరదబాధితులకు అందని సహాయం
- నరకాన్ని చవిచూసిన బాధితులు
- పరామర్శించని మంత్రులు
- సహాయక చర్యలు శూన్యం
- రాజకీయాలు చేయడంలేదు
- మానవతా దృక్పథంతో మాట్లాడుతున్నా
- అసెంబ్లీలో చంద్రబాబు విశ్వరూపం
- ఘాటుగా స్పందించిన ధర్మాన
- అభినందించాల్సిందిపోయి విమర్శలేంటి?
- పాలనానుభవం లేకే పర్యటించారు
- చంద్రబాబుపై ధర్మాన విసుర్లు
- సభ్యుల మధ్య మాటల తూటాలు
- సభ ఐదు సార్లు వాయిదా

వరద బాధితులకు సహాయక చర్యలపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సంధించిన ప్రశ్నలపై మంత్రి ధర్మాన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అధికార, ప్రతిపక్ష సభ్యులు పంతాలు, పట్టింపులతో ఆగ్రహావేశాలకు లోనయ్యారు. దీంతో సభలో ఇతర అంశాలపై చర్చకు ఆస్కారం లేకుండా పోయింది. సభ ఐదుసార్లు స్వల్ప వాయిదాల తర్వాత ఆరవసారి బుధవారానికి వాయిదా పండింది.

వివరాలు 3లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు



- ఏర్పాట్లు పూర్తి..
- 200 కేంద్రాలలో నేల పరీక్షలు
- 22,23,25 తేదీలలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి పరీక్షలు
- 15 నిమిషాలు ఆలస్యమయినా అనుమతి
- సమస్యాత్మక కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి బలరామయ్య తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అనువుగాలేని 200 కేంద్రాలను గుర్తించారు. వాటిలో నేల పరీక్షలు రాయడానికి ఏర్పాట్లు చేశారు. ఆయా కేంద్రాల్లో పరీక్ష రాసే విద్యార్థులు అవసరమైన రైటింగ్ ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు వెంట తెచ్చుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమస్యాత్మకంగా ఉన్న 200 కేంద్రాలను గుర్తించి వాటిలో సిట్టింగ్ స్కాడ్‌లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మాస్ కాపీయింగ్ ఆస్కారం లేకుండా తగిన చర్యలు చేపట్టారు. అయితే ఈ నెల 22, 23, 25 తేదీలలో జరిగే ఇంటర్ పరీక్షలు మధ్యాహ్నం

... 5లో








## ఇక లాంతర్లే దిక్కు

- కరెంటు కోతపై రోడ్డెక్కిన విపక్షాలు
- గన్‌పార్క్‌వద్ద టీడీపీ, సీపీఐ, సీపీఎం ధర్నా
- ఏపీ జెన్‌కోను ముట్టడించిన పీఆర్పీ
- చిరంజీవిని అడ్డుకున్న తెలంగాణ ఉద్యోగులు
- లిఫ్ట్‌లో ఇరుక్కున్న చిరు
- సురక్షితంగా తరలింపు

వివరాలు 5లో



## అంతే ఇంతే!




## సభలో 'సూర్య' కాంతులు

- 'కోటా.. ఉపకోటా'పై చర్చలు
- ఆసక్తితో చదివిన సభ్యులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : బడుగు, బలహీన వర్గాలకు అండగా, వెన్నుదన్నుగా నిలుస్తూ, అప్రతిహతంగా పోరాటం సాగిస్తున్న 'సూర్య' పత్రిక మంగళవారం శాసనసభలో సభ్యుల చేతుల్లో ప్రధానంగా దర్శనమిచ్చింది. మంత్రులు, శాసన సభ్యులందరినీ పత్రిక తొలి పేజీలో 'కోటా..ఉపకోటా'.. శీర్షికన ప్రచురితమైన పతాక కథనం ఆకర్షించింది. సభ వాయిదా పడినప్పుడల్లా సభ్యులు పత్రికను చదివి చర్చించుకున్నారు. మొట్టమొదట మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పత్రికను సభలోకి తెచ్చి కథనాన్ని చదువుతూ మరో సభ్యుడిని పిలిచి చూపించారు. ఆయన దాన్ని చదివి ఇంకొకరికి ఇచ్చారు.. ఈలోగా మరి కొందరు సభ్యులు ప్రతులను సభలోకి




తీసుకువచ్చారు. అధికార, ప్రతిపక్షాలనే తేడా లేకుండా అందరూ ఈ కథనాన్ని చదివి చర్చించుకోవటం కనిపించింది. మిగిలిన పత్రికలు ఉన్నప్పటికీ, సభ్యులలో పలువురు సూర్యను తెప్పించుకుని మరీ చదివారు.

## మరో విద్యార్థి బలిదానం

వివరాలు 8లో

## డెల్టాకు పోల'వరం'

వివరాలు 8లో

## టార్గెట్ కాంగ్రెస్

వివరాలు 9లో


